# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 493 ఎడిటర్ : డాక్టర్. ప్రకాష్ జాదవ్, సబ్ ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ఆదివారం.19.10.2025 పేజీలు :6 వెల : రూ.4






## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి











# తిరువూరులో 17.వ తేదీ అర్ధరాత్రి-అక్రమ మట్టి తోలకాల విషయంలో-అధికారుల నిర్లక్ష్య వైఖరిపై-సమాధానం చెప్పాలి!

## లేదంటే ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా-రెవెన్యూ మంత్రిని ఆశ్రయిస్తా!

నివాస్ న్యూస్:అక్టోబర్,19 తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా

ఆ రాత్రి సుమారుగా 12:30 నుంచి అర్ధరాత్రి 2.గంటల పరిధిలో స్పందించని రెవెన్యూ- పోలీస్-అధికారులు చేసేదేమీ లేక 100.కాలను ఆశ్రయించిన డెమోక్రసీ జర్నలిస్ట్! ఆ రాత్రి అక్రమ మట్టి మాఫియా ఎవరు?ఆ మట్టి ఎక్కడి నుంచి వచ్చింది? పర్మిషన్ లు ఉన్నాయా?లేకుంటే తక్షణమే ఆ టిప్పర్లను సీజ్ చేయాలి!ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న ఆ మట్టి మాఫియా! పై తక్షణ చట్టపరమైన చర్యలు తీసుకోవాలి!ఆ రాత్రి నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి! ఈ అవినీతి అక్రమార్కులకు ఎంతకాలం-మీ అధికారులు సపోర్ట్ చేస్తారు! ఒకవైపు మట్టి మాఫియా!ఒక వైఫ్ రేషన్ మాఫియా!ఒకవైపు ఇసుక మాఫియా! ఈ మాఫియా విచ్చలవిడిగా రెచ్చిపోవడానికి కారణం-లోకల్ రెవెన్యూ-పోలీస్ అధికారులే! పోలీసులు ను అవినీతిపై ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయించి-దాడి చేయించి తప్పుడు కేసులు బనాయిస్తారు! రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆశ్రయించి అక్రమార్కుల గురించి చెబితే అహంకారంతో పెడ చెవ్వును పెడతారు! గత సంక్రాంతి పండగకు తిరువూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి కూత వేటు దూరములో కోడి పంద్యా -జోధాలు,పై రెవెన్యూ డివిజనల్ అధికారి వారు ఏమి చర్యలు తీసుకున్నారు! ఒక సబ్ సీటర్-హనీ ట్రాప్ ర్-బ్లాక్ మెయిలర్-చేసిన అగత్యాన్ని వెలికి తీసి వార్త పెడితే! గత వైసిపి నాయకులు-నేటి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్-గత ఏసిపి పోలీస్ అధికారులు ఈ కేసును ఏం చేశారు! ప్రభుత్వం కళ్ల కప్పి లోకల్ అధికారుల సహకారంతో అక్రమ రేషన్(పిడిఎస్) బియ్యం వ్యాపారం చేస్తున్న! అక్రమ రేషన్ మాఫియాను ఏ.కొండూరు మండలం గోపాలపురంలో ఒక




జర్నలిస్టుగా అడ్డగించినప్పుడు! ఇదే పోలీసు-ఇదే రెవెన్యూ అధికారులు ఏం చేశారు?ఆ రేషన్ మాఫియాతో జర్నలిస్ట్ ఆయన నాపై దాడి చేయించారు! ఏ ఒక్కటి మర్చిపోను ఎవ్వర్నీ వదిలేదే లేదు-ఆర్థికంగా ఉండి కొంచెం లేటు అవచ్చు ఎవ్వరిని! ఏ అధికారిని వదలను- నాకు అన్యాయం జరిగిన ప్రతి కేసును రీ ఓపెన్ చేయిస్తా-లోకయుక్త ను ఆశ్రయిస్తా! నియోజకవర్గ,ప్రతిపక్ష-ప్రజాపక్ష నేత-మానవ హక్కుల-పరిరక్షణ ప్రజా సమితి-ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్-జర్నలిస్ట్ మెహర్ బాబా!

# సామాజ కార్యకర్తగా- జర్నలిస్టుగా-అవినీతి అక్రమాలపై-సైనికుడిలా పోరాడుతున్న నాకు-ప్రాణ రక్షణకై తుపాకు లైసెన్స్ మంజూరు చేయాలి!

ప్రజా ప్రభుత్వ జీతభత్యాలు బొక్కుతూ!
ప్రభుత్వ ధనానికి గండి కొడుతున్న!
రెవెన్యూ-పోలీస్-అధికారులు! వార్తల రూపంగా
అవినీతి అక్రమాలపై-సైనికుడలా!
పనిచేస్తున్న నాకు తిరువూరు పోలీస్ నుండి-నాపై
తప్పుడు కేసులు బనాయించకుండా!
రేషన్ మాఫియా-మట్టి మాఫియా- ఇసుక మాఫియా
నుండి నన్ను నేను రక్షించుకోవడానికి
ప్రాణరక్షణకై తుపాకు లైసెన్స్ కల్పించండి!



నిబాస్ న్యూస్:అక్టోబర్,19 తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా

తిరువూరు నియోజకవర్గంలో అవినీతి అక్రమార్కులను దండించవలసిన అధికారులు వారికి తొత్తులుగా పనిచేస్తూ ప్రజా ప్రభుత్వం ఇచ్చే జీతభత్యాలను బుక్కుతూ రేషన్ మాఫియా మట్టి మాఫియా ఇసుక మాఫియా కు సహకరిస్తూ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయానికి గండి కొడుతూ ఈ మంచి కూటమి ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా చేస్తున్న సందర్భాలలో రేషన్ మాఫియా మట్టి మాఫియా ఇసుక మాఫియాలను అడ్డుకుంటూ ఒక సైనికుడు లా పోరాడుతూ ప్రభుత్వ అధికారులకు ఇన్ఫర్మేషన్ చెబుతూ ఉన్న జర్నలిస్టులను నాపై గతంలో 2-3,సార్లు రౌడీ షీటర్లు రేషన్ మాఫియా దాడి చేశారు. అయినా తిరువూరు రెవెన్యూ పోలీస్ అధికారులు ముక్కు తుడుపుగా ఈ కేసులను తార్ మార్ చేస్తూ ప్రక్కదవ పట్టించారు. నియోజకవర్గంలో అవినీతి అక్రమాలపై జర్నలిస్టుగా ఒక సైనికుడుగా పోరాడుతున్న నాకు నన్ను నేను రక్షించుకొనే నా ప్రాణ రక్షణకు తుపాకీ లైసెన్స్ మంజూరు చేయాలని తిరువూరు నియోజకవర్గ ప్రజాపక్షనేత మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ జర్నలిస్ట్ మెహర్ బాబా ప్రభుత్వానికి ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు,సోమవారంవిజయవాడ ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ప్రజా సంస్థల పరిష్కార వేదికలో అర్జీ ఫిర్యాదును అందిస్తానని జర్నలిస్ట్ మెహర్ బాబా తెలిపారు.






# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

## కొత్త తరానికి రాజకీయ మన్నిక!

## "కొత్త తరానికి రాజకీయ నాంది పలకాలి నీతి, నిజాయితీ, ధర్మానికి పట్టం కట్టాలి!"

## చుంచు కుమార్, ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు



**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ అక్టోబర్ 18:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రజాస్వామ్యానికి పరీక్షా పర్వంనా, లేక నల్లధనానికి పండుగనా? ఈ ప్రశ్న ప్రతి తెలుగువారి మనసును ఊచికిస్తోంది. ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ చెప్పారు, "ఈసారి జూబ్లీహిల్స్ ఎన్నిక సాధారణ పోటీ కాదు. ఇది ధర్మం, నీతి, నిజాయితీ మధ్య జరుగుతున్న యుద్ధం!" ప్రజల సేవను ప్రధాన లక్ష్యంగా తీసుకున్న రాజకీయ నాయకులు కొద్దే అందరిని మార్గదర్శనం చేస్తారు. చుంచు కుమార్ జూబ్లీహిల్స్ ప్రజలను ఉద్దేశించి తెలిపారు, ఇప్పుడు యువతరానికి రాజకీయ వేదిక అవసరం. తెలంగాణలో ఎన్నికలన్నీ కోట్ల కోట్లు ఖర్చు చేస్తాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు మాత్రమే 100 కోట్ల నుండి 1000 కోట్ల వరకు ఖర్చు వస్తుందని అంచనా.ప్రజల ఓటును లి"ఓటుకు నోటు"లిలోకి మార్చడం సాధారణంగా మారిపోయింది. చుంచు కుమార్ హెచ్చరించారు, "ఓటుకు నోటు అమ్మడం అంటే కన్నతల్లి కన్న బిడ్డను అమ్మినట్లే!"ల ప్రజల శక్తిని డబ్బుతో మోసుకోవడం వలన రాజకీయ నైతికత తగ్గిపోతోంది. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను నీతినిబద్ధతకు నాంది పలికే ఎన్నికగా మార్చడం అత్యవసరం. చదువుకున్న యువత, విద్యార్థులు, మేధావులు ఇప్పటికీ ఆలోచించాలి.పాత రాజకీయాలు మన విలువలను నాశనం చేశాయి. ఇప్పుడు యువత నీతి, ధర్మం, నిజాయితీ గల నాయకులను ముందుకు తేవాలి. జూబ్లీహిల్స్ నుంచి ఈ మార్పు ప్రారంభించాలి. ప్రజాధర్మ పార్టీ యువతను స్ఫూర్తిదాయకంగా ప్రేరేపిస్తోంది. కొత్త తరానికి రాజకీయ దిశ చూపే సమయం వచ్చింది. డబ్బుతో గెలిచే నాయకత్వం కాకుండా, ధర్మంతో గెలిచే నాయకత్వం రావాలి. ప్రజల సమస్యలపై నిజమైన పట్టుదల చూపే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలి. నల్లధనం, అక్రమ ప్రచారం, తప్పుడు లాబీలు తగ్గించాలి. ప్రజాధర్మ పార్టీ భావన ప్రకారం, యువతే ప్రజల కోసం నిజమైన మార్పు తీసుకురాగలదు. రూపాయికి ఓటు అమ్మడం అంటే, మన భవిష్యత్తును అమ్మడం. ఈ ఎన్నికలో నిజాయితీ గల నాయకులను ఎంచుకోవాలి. ప్రజల సమస్యలపై నిజంగా పోరాడే యువతరాన్ని ముందుకు తీసుకురావాలి.పాత రాజకీయ పార్టీలుBJP,BRS, Congress— ఆధిపత్యానికి యువత నవచేతనాన్ని తీసుకురావాలి. నూతన నాయకత్వం ప్రజల కోసం పనిచేయాలి, ప్రజాస్వామ్యాన్ని బలపర్చాలి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను నూతన గుణపాఠంగా మార్చాలి. ప్రజల సమస్యల పరిష్కారం మాత్రమే రాజకీయ విధేయత కాదు, సమాజానికి అవసరం. ఎన్నికలలో మనం ఎన్నుకునే నాయకులు ప్రజల సమస్యలను ముందుగా చూసి నిర్ణయాలు తీసుకోవాలి. చుంచు కుమార్ స్పష్టంగా చెప్పారు: ప్రజల కోసం, ప్రజలతోనే ఉన్న నాయకత్వం రావాలి. రాజకీయ నిష్పక్షపాతం, ధర్మం, నిజాయితీని కొత్త తరానికి అందించాలి. మరింత ఖర్చు పెట్టి ఓటు కొనడం వద్దు. ప్రజల ఆశలను ప్రతిబింబించే నేతలను ఎంచుకోవాలి. ఈ ఉప ఎన్నికలో యువత సక్రియంగా పాల్గొని, సమాజాన్ని మార్చే శక్తిని చూపాలి. ప్రజాధర్మ పార్టీ నుండి కొత్త తరానికి నాంది పలుకే నాయకుడిని ఎంచుకోవాలి.సామాజిక అవగాహన, విద్య, సామర్థ్యంతో ఉన్న యువత నాయకత్వాన్ని ముందుకు తేవాలి.ప్రతి ఓటు ఒక బాధ్యత, ప్రతి ఓటు ఒక సంకల్పం, ప్రతి ఓటు సమాజం కోసం.సమాజంలో నిజాయితీ, ధర్మం, నీతి ఆధారంగా మార్పు తేవాలి.యువత రాజకీయం లోకి కచ్చితమైన లక్ష్యంతో రావాలి.సమాజాన్ని నూతన దిశలో నడిపించే అవకాశాన్ని ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇస్తుంది.నల్లధన, అక్రమ ప్రచారం, రూపాయికి ఓటు విధానాలకు ముగింపు కావాలి. ప్రజలు నిజమైన నాయకులను మాత్రమే ఎన్నుకోవాలి. యువతరానికి ఇది రాజకీయ నూతన అధ్యాయంగా గుర్తించాలి. ధర్మం, నిజాయితీ, నీతి గల నేతలను ఎంచుకోవడం ద్వారా, రాజకీయ భవిష్యత్తును సుస్థిరం చేయవచ్చు. ప్రతి యువకుడు, విద్యార్థి, మేధావి ఈ అవకాశాన్ని ఉపయోగించాలి. ఈ ఉప ఎన్నిక కొత్త తరానికి ప్రజాస్వామ్య పాఠం గా మారాలి.ప్రజాధర్మ పార్టీ పిలుపు: యువతే మార్పు, యువతే భవిష్యత్తు.


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


## బీసీల పట్ల చిన్నచూపు చూసే పార్టీలకు రాబోవు రోజుల్లో భారీ గుణపాఠం తప్పదు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామం లో అఖిల పక్షం ఆధ్వర్యంలో బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు.. తెలియజేసిన రామలింగం నరసింహ వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల తన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు నిజంగా కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే బిసి మంత్రివర్గంలో ఉన్న ఒకరికి ముఖ్యమంత్రి చేయాలని వారు డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ 70 సంవత్సరాలు పరిపాలించిన సందర్భాల్లో ఇప్పటివరకు ఎంతమంది ముఖ్యమంత్రిలను బీసీ లోను చేసిందో చెప్పాల్సిన అవసరం ఉంది ఈ రాష్ట్రంలో బీసీ పేరుతో సరికొత్త డ్రామా ఆడుతూ కాలయాపన చేస్తున్న పార్టీలను బొంద పెట్టే సమయం తొందరలోనే వాడు హెచ్చరించారు బిసి బిల్లుకు మేమెవరము అడ్డు కాదని అన్ని పార్టీలు చెప్తా ఉన్నారు మరి ఎందుకు బిసి బిల్లు 42% రిజర్వేషన్ ఎక్కడ ఆగిపోతుందో చెప్పాల్సిన అవసరం కూడా ఆ పార్టీలకు ఉందని వారు అన్నారు తక్షణమే కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల బీసీ బిల్లు పట్ల ఒక నిర్ణయం తీసుకొని బీసీలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## కోయగట్టు పాఠశాలకు శాశ్వత భవనం నిర్మాణం చేపడతాం: అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ ఐఎఎస్



**నివాస్ న్యూస్ పాల్వంచ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కోయగట్టును అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సౌరబ్ శర్మ ఐఏఎస్ శనివారం సందర్శించారు. ఆయనతోపాటు జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎన్. సతీష్ కుమార్,ఎస్కె.సైదులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కోయగట్టు పాఠశాల కోసం శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు చేపడతాం. ఇందుకోసం కలెక్టర్ గారికి ప్రతిపాదనలు సమర్పిస్తాం" అని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. తాత్కాలికంగా నడుస్తున్న పాఠశాలను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి, కాంప్లెక్స్ సిఆర్పి శ్రీనివాస్, ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ విగ్రహం పునర్నిర్మాణానికి వేణు 50 వేల రూపాయల విరాళం ప్రకటించారు





**నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా రాంపల్లి అక్టోబర్ 18**

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఉన్న శ్రీ రాములవారి ఆలయంలో జరిగిన అనారోగ్యకర ఘటన గ్రామంలో ఉద్రిక్తతను రేపింది. గుర్తు తెలియని దుండగులు ఆంజనేయ స్వామి విగ్రహం చేతిని విరగొట్టిన ఘటనపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని తెలుసుకున్న మచ్చ కిరణ్ గౌడ్ (మేము ఫేమస్ సినిమా లో సర్పంచ్ పాత్రలో నటించిన వేణు) శనివారం రాంపల్లి ఆలయాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఆలయ పునరుద్ధరణకు వేణు ముందుకు వచ్చి హనుమాన్ విగ్రహం పునర్నిర్మాణానికి రూ. 50,000/- విరాళంగా ప్రకటించారు. ఆయన ఈ నిర్ణయం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది. గ్రామస్తులు వేణు చేసిన ఉదారతకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆంజనేయ స్వామి ఆలయం త్వరలోనే మరింత శోభాయమానంగా తీర్చిదిద్దబడాలని ఆకాంక్షించారు.

## రాంపల్లిలో బీసీ 42% రిజర్వేషన్ కోసం మానవహారం, రాస్తారోకో, కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల సంయుక్త ఆందోళన





నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా నాగారం అక్టోబర్ 18 నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి చౌరస్తా వద్ద శనివారం రోజు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కలిసి మానవహారం మరియు రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, దేశంలో బీసీల జనాభా శాతం అత్యధికంగా ఉన్నప్పటికీ, వారికి సరైన రాజకీయ, సామాజిక ప్రతినిధిత్వం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ 42% రిజర్వేషన్ బిల్లును ఆమోదించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం దానిని ఆమోదించకపోవడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. నాయకులు మాట్లాడుతూ, "బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందకపోతే, తెలంగాణ ఉద్యమం తరహాలో ప్రజా ఉద్యమాన్ని మళ్లీ ప్రారంభించడానికి వెనుకాడమని లేదు. బీసీల హక్కుల సాధన కోసం ఎన్ని పోరాటాలైనా చేస్తాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా, కుల మత భేదాలకు అతీతంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులతో పాటు నాగారం మున్సిపాలిటీ జేఏసీ సభ్యులు మరియు బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొని ఐక్యతను ప్రదర్శించారు.

## పేరెంట్స్ను జాగ్రత్తగా చూసుకోకపోతే జీతం కట్ సీఎం రేవంత్

**హైదరాబాద్ నివాస్ న్యూస్**



అక్టోబర్ 18 తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని గ్రూప్-2 ఉద్యోగులకు సీఎం.రేవంత్ సూచించారు. లేదంటే వారి జీతాల నుంచి 10-15% కట్ చేసి పేరెంట్స్కు ఇస్తామని, దీనికోసం త్వరలో చట్టం తీసుకొస్తామన్నారు. 'తెలంగాణ రైజింగ్ విజన్-2047ను ముందుకు తీసుకెళ్లే బాధ్యత అధికారులదే. 2047 నాటికి 3ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా టి జి.ని తీర్చిదిద్దాలి. అప్పుడు నేను అధికారంలో ఉంటానో ఉండనో కానీ అధికారులుగా మీరు ఉంటారు' అని పేర్కొన్నారు.




# సంస్కృతాంధ్ర పండితులు జన్నాభట్ల ఇక లేరు

## రోడ్డు ప్రమాదంలో దుర్మరణం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గుంటూరు, అక్టోబర్ 18: సంస్కృతాంధ్ర పండితులు, రంగస్థల నటులు జన్నాభట్ల లక్ష్మీనారాయణ (65) శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై అకాల మరణం చెందారు. ఈయనకు సతీమణి, ముగ్గురు కుమారులు వున్నారు. ఒక వియ్యంకుడు శ్రీనివాస్ నకరికల్లులో 30 ఏళ్లకు పైగా జర్నలిజంలో కొనసాగుతున్నారు. కాగా, జన్నాభట్ల ద్విచక్ర వాహనంపై వినుకొండ నుంచి వస్తుండగా, నరసరావుపేట సమీపంలో సాయంత్రం 5 గంటలకు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. చికిత్స కోసం పలు ఆసుపత్రులకు తీసుకెళ్లినా, ఫలితం లేకపోయింది. రాత్రి 9 గంటల సమయంలో ఆయన కనుమూశారు. స్వస్థలం నూజెండ్లలో శనివారం అంత్యక్రియలు జరిగాయి. ప్రకాశం జిల్లా తిమ్మసముద్రంలోని శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాలలో తామిద్దరం కలిసి భాషాప్రవీణ ఐదేళ్ల కోర్సు పూర్తిచేశామని చెబుతూ, ఆ కళాశాల విద్యార్థి సంఘం పూర్వ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు ఆయన అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తపరిచారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. నరసరావుపేటలోని వివిధ విద్యాసంస్థల్లో మూడు దశాబ్దాలకు పైగా సంస్కృతాంధ్ర పండితులుగా పనిచేసిన జన్నాభట్ల, పౌరోహిత్యంలో క్షణం తీరికలేకుండా కాలం గడుపుతున్నారు. కొంతకాలం ఆయన నాగార్జున విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యునిగానూ పని చేశారు. రంగస్థల నటునిగా వివిధ పాత్రలకు జీవం పోయటం ద్వారా గొప్ప నటునిగా పేరొందారు. పట్టణ కళాకారుల సంఘంలో వివిధ పదవుల్లో అనేకానేక మంది పేద కళాకారులకు ఆయన పింఛన్లు మంజూరు చేయించారంటూ నిమ్మరాజు నివాళు లర్పించారు.

# అర్హులైన పాత్రికేయులందరికీ అక్రెడిటేషన్ ఇవ్వాలి

## గుంటూరు జిల్లా ఐ/పిఆర్ డిడికి నిమ్మరాజు వినతి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గుంటూరు, అక్టోబర్ 11: ప్రభుత్వ ఆదేశాలు, నిబంధనలను గౌరవిస్తూనే అర్హులైన పాత్రికేయులందరికీ అక్రెడిటేషన్ సౌకర్యం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు కోరారు. సమాచార, పౌర సంబంధాల శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తన చిరకాల మిత్రుడు ఎల్.రమేష్ ను గుంటూరులోని కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా నిమ్మరాజు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే అత్యధికంగా జర్నలిస్టులు వుండేవారని, 1981 నుంచి 1999 వరకు తాను 10 ఏళ్లపాటు అక్రెడిటేషన్ కమిటీ, దాడుల నివారణ కమిటీలలో సభ్యునిగా వ్యవహరించానని గుర్తుచేశారు. ఆ సమయంలో డీపీఆర్వోలుగా సేవలందించిన ఎ.విఠల్ రావు, ఎల్.స్వర్ణలత, ఎస్.లాల్ జాన్ తదితరులు, ఏఒక్కరు కూడా తనకు అక్రెడిటేషన్ కార్డు లేదనకుండా పాత్రికేయులకు ఎంతగానో సహకరించారని తెలిపారు. అలాగే నాటి కలెక్టర్లు, ఆర్టీసీ ఉన్నతాధికారులు సహకరించారు. సుదీర్ఘకాలం తర్వాత ఇపుడు కమిటీలు ఏర్పాటవుతున్నందున అర్హులకు జీవోలు అడ్డువస్తే ఆలోచించి, పరిశీలించి, తక్షణం తగిన నిర్ణయం తీసుకునే అవకాశం వుందన్నారు. గతంలో తాము ఇదే రీతిలో వ్యవహరించామని ఆయన పేర్కొన్నారు. 1999-2001 మధ్య తాను విశాఖపట్నంలో పనిచేస్తున్నపుడు తొలుత ఎ.వి.నరసింహులు, ఆపై ఎల్.స్వర్ణలత డీపీఆర్వోలుగా పనిచేస్తే, రమేష్ ఏపీఆర్వోగా పనిచేశారని నిమ్మరాజు గుర్తుచేశారు. ఆ సమయంలో తాను అక్కడ కూడా అక్రెడిటేషన్ కమిటీ సభ్యునిగా పనిచేశానన్నారు. 1996లో ఏపీఆర్వోగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన రమేష్ 2004 వరకు విశాఖలోనూ, ఆపై డివిజనల్ పీఆర్వో, డీపీఆర్వో, అడిషనల్ డైరెక్టర్ గా గత నెల వరకు ఉత్తరాంధ్రలో పనిచేస్తూ జర్నలిస్టులతో సన్నిహితంగా మెలిగారని నిమ్మరాజు తెలిపారు. గత 35 ఏళ్లుగా కార్యాలయంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ ఇటీవల కొంతకాలం ఇంచార్జ్ డీపీఆర్వోగా, ప్రతి జర్నలిస్టు కు సహకారిగా పనిచేస్తూ వచ్చిన డివిజనల్ పీఆర్వో శ్యామ్ ను ఈ సందర్భంగా నిమ్మరాజు అభినందించారు.

# పాల్వంచ జోనల్ గిరిజన క్రీడలు ఘనంగా ముగింపు : నవంబర్ లో జిల్లా స్థాయి క్రీడలు





**నివాస్ న్యూస్ పాల్వంచ రూరల్**

భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ ఐఏఎస్ ఆదేశాల మేరకు, గత రెండు రోజులుగా మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని వేదికగా నిర్వహించిన పాల్వంచ జోనల్ స్థాయి గిరిజన బాలబాలికల క్రీడలు నేటితో విజయవంతంగా ముగిశాయి. నిన్న బాలురకు, నేడు బాలికలకు కబడ్డీ,ఖోఖో, వాలీబాల్,అథ్లెటిక్స్,చెస్, క్యారమ్స్,టెన్నికాయిట్స్ వంటి క్రీడాంశాలలో అండర్.14, అండర్.17 విభాగాల్లో పోటీలు జరిగాయి.ఈ క్రీడల్లో బాలురు 210 మంది,బాలికలు 150 మంది పాల్గొన్నారు.ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు నవంబర్ రెండవ వారంలో జరగనున్న జిల్లాస్థాయి గిరిజన క్రీడోత్సవాల్లో పాల్గొననున్నారు.ముగింపు కార్యక్రమంలో క్రీడల పాఠశాల హెచ్ఎం ఎన్.చందు మాట్లాడుతూ..క్రీడాకారుల్లో మనోధైర్యం నింపారు.రెండవ రోజు జరిగిన బాలికల క్రీడలను డివిజన్ ఏఎస్ఓ(అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్) వెంకటనారాయణ, పీడీ బాలసుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు. జోనల్ సెక్రటరీ ఎస్. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ..ఈ క్రీడలను విజయవంతంగా నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయు లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఏ.శ్రీనగేష్,కె. నరసయ్య,ఎం. రాంబాబు,టి.అంజయ్య, జి. రవి,నాగమణి, రాంబాబు, వార్డెన్ పోలెబోయిన వెంకటేశ్వర్లు,స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూడవత్ వీరమ్మ మృతదేహానికి పూలమాల వేసిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య లావుడియా రాజు నాయక్







**హనుమకొండ జిల్లా అక్టోబర్ 18 న్యూస్**

హనుమకొండ జిల్లా వేలేరు మండలం మిరపకుంట తండా లో ఈరోజు మూడవత్ వీరమ్మ మృతదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులు ను వీరమ్మ భర్త పునావత్ శంకర్ నాయక్, శంకర్ నాయక్ వీరమ్మ, కుమారులు, గోపి నాయక్, రవి నాయక్, లక్ష్మణ్ నాయక్, రమేష్ నాయక్ , కుమార్తె బుజ్జి, లను ఓదార్చి మనోధయాన్ని ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వీరితోపాటు లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్ పోరిక రవి నాథ్, అచ్చులాల్ నాయక్, నునావత్ రాజన్న, నునావత్ లక్ష్మణ్ నాయక్, రమేష్ నాయక్, లచ్చి రామ్ నాయక్ ,సీతారాం నాయక్, మాలోత్ రామ్ సింగ్,

రాములు నాయక్, రామచంద్రనాయక్, శ్రీధర్, సంతోష్, అంబులెన్స్ ఓనర్ సుమన్, మొదలైన వారు మూడవత్ వీరమ్మ మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన ముఖ్య నాయకులు

# రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న తాటిగూడెం గ్రామ గిరిజన రైతులు

## ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలి



**నివాస్ న్యూస్ కరకగూడెం**

కరకగూడెం మండలం తాటిగూడెం గిరిజన ఆదివాసి గ్రామంలో రైతులకు పొలం పనులకు వెళ్ళుటకు, పండిన పంట ఇంటికి తీసుకురావడానికి రహదారి సౌకర్యం సరిగలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో బురద కారణంగా రాకపోకలు కష్టతరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజలు రైతులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రజా ప్రతినిధులు,అధికారులు వెంటనే చర్యలు తీసుకోని రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానిక రైతులు,ప్రజలు కోరుతున్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనకై బంద్ : కొత్తగూడెంలో కాంగ్రెస్ నాయకుల ఆందోళన



**నివాస్ న్యూస్ కొత్తగూడెం (జిల్లా ప్రతినిధి హేమశ్రీ)**

బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తూము చౌదరి ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలో బంద్ నిర్వహించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ పిలుపు మేరకు ప్రతి సామాజిక వర్గ జనాభా శాతానికి అనుగుణంగా రాజకీయ, ఆర్థిక, విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బీసీ బిల్లును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తూము చౌదరి మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బహుజన సంక్షేమం కోసం కృషి చేస్తోంది. అయితే మతోన్మాద భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం బీసీ బిల్లును అడ్డుకుంటోంది. అందుకే 'భారతీయ జనతా పార్టీని తొలగించి బహుజన రక్షణ' సాధించాలని ప్రజలందరూ ముందుకు రావాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అర్జున్ రావు, చీకటి కార్తీక్ (జిల్లా యువ కాంగ్రెస్ అధ్యక్షుడు), పూణెం శ్రీనివాస్,ఎం.డి.గౌస్ పాషా, ఎం.ఏ.రజాక్ భాయ్,మాజీ సర్పంచులు బండా వెంకటేశ్వర్లు,బలరాం నాయక్, అయూబ్ ఖాన్,అఫ్సర్ ఖాన్, మతిన్,మాచర్ల శ్రీను, యాసారపు నరసింహారావు, గుండ్ల రవి,పాయం లక్ష్మీనరసు, రమేష్,సంతు,కృష్ణార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించిన 783 అభ్యర్థులకు నియామకాల పత్రాలు అందజేత.




నివాస్ న్యూస్ ప్రతినిధి. హైదరాబాద్ శిల్పకళా వేదికలో గ్రూప్ -2 లో ఉద్యోగం సాధించిన 783 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ :ఒకే రోజు 783 మందికి గ్రూప్-2 నియామక పత్రాలుఅందించడంచరిత్రలోసువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టం.యువత ఆశలు, తల్లుల కన్నీళ్లు తుడిచే పత్రాలు ఇవి. రాష్ట్రంలో ఎవరు ఖాళీగా ఉండకూడదు బడికి వెళ్లాలి లేదా ఉద్యోగం చేయాలి ఇదే మా ప్రభుత్వ నినాదం. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, ఫ్యూచర్ సిటీలో స్కిల్ యూనివర్సిటీ, ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లా అభివృద్ధి చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాము. గత పదేళ్లలో యువత ఎదుర్కొన్న నిరీక్షణల కాలం ముగిసింది. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది

ప్రతి బిడ్డ చదువుకొని ఎదగాలి, ప్రతి యువకుడు ఉద్యోగం పొందాలి ఇదే మా సంకల్పం అని డిప్యూటీ సీఎం అన్నారు.

# గాజాలో కొనసాగుతున్న ఇజ్రాయిల్ ఉన్మాద దాడులు

గాజా/ ది హేగ్ : కుక్కతోక వంకర నానుడిలా ఇజ్రాయిల్ తీరులో ఏమాత్రం మార్పు రావడం లేదు. గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినా.. అమాయకులైన పాలస్తీనియన్లను లక్ష్యంగా చేసుకొని నెతన్యాహూ బలగాలు కాల్పుల ఉల్లంఘనలకు పాల్పడుతునే వున్నాయి. తాజాగా ఒక పాలస్తీనా కుటుంబంపై జరిపిన కాల్పుల్లో 11 మంది చనిపోయారు. గాజా నగరంలోని జీటూన్ ప్రాంతంలో అబూ షాబాన్ కుటుంబం ఒక వాహనంలో వస్తుండగా ఇజ్రాయిల్ సైనికులు ట్యాంక్ షెల్‌ను పేల్చారు. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన 11 మందీ మరణించారు. వీరిలో ఏడుగురు పిల్లలు, ముగ్గురు మహిళలు వున్నారు. దాడుల భయంతో ఇన్నాళ్ళు దూరంగా వుండి ప్రస్తుతం పరిస్థితులు కుదుటపడుతున్నాయన్న ఆశతో తమ ఇల్లు చూసుకునేందుకు వస్తున్న ఆ కుటుంబంపై ఈ దాడి జరిగిందని పౌర రక్షణ దళ ప్రతినిధి మహమూద్ బసాల్ ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం ముందస్తు హెచ్చరికలు కూడా చేయలేదన్నారు. ఇజ్రాయిల్ సైన్యం రక్తదాహానికి ఇది ప్రతీక అని పేర్కొన్నారు. ఈ ఊచకోతను హమాస్ తీవ్రంగా ఖండించింది. అయితే కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం విభజన రేఖగా ఎల్లో లైన్ వుందని, దాన్ని దాటినందుకే వారిపై కాల్పులు జరిపినట్లు ఇజ్రాయిల్ సైన్యం తన ఉన్మాద దాడులను సమర్థించుకుంది.

# ప్రభుత్వ రంగాన్ని బలహీనపరచొద్దు

ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) : ప్రభుత్వరంగ సంస్థలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, దానికి మిత్రులుగా ఉన్న రాజకీయ పార్టీలు బలహీనపరిచే చర్యలను తక్షణమే విడనాడాలని సిపిఎం లోక్‌సభ పక్షనేత, దళిత్ శోషన్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణన్ డిమాండ్ చేశారు. ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. సిఐటియు 18వ అఖిల భారత మహాసభ విశాఖలో డిసెంబరు 31 నుంచి 2026 జనవరి 4 వరకూ జరుగుతున్న నేపథ్యంలో సిఐటియు, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీల సంయుక్తాధ్వర్యాన 'ప్రభుత్వరంగం %-% సామాజిక న్యాయం' అనే అంశంపై విశాఖలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శనివారం సదస్సు నిర్వహించారు. సిఐటియు 18వ జాతీయ మహాసభ ఆహ్వాన సంఘం కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ దీనికి అధ్యక్షత వహించారు. సదస్సుకు ముఖ్యవక్తగా హాజరైన రాధాకృష్ణన్ మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలు భారత ఆర్థిక వ్యవస్థకు జీవనాడిగా పనిచేశాయన్నారు. అవి బలంగా ఉండడం వల్లే దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలు, వికలాంగులు, బడుగు, బలహీనవర్గాలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయని గుర్తుచేశారు. నవరత్నాలుగా ఉన్న పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా ధారాదత్తం చేయడానికి పాలకవర్గాలు 25 ఏళ్ల నుంచి కుట్రలు చేస్తూనే ఉన్నాయన్నారు.

# రాష్ట్ర వాలీబాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టు

## అద్భుతమైన ప్రతిభ చూపిన మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని విద్యార్థులు



**నివాస్ న్యూస్ పాల్వంచ (జిల్లా ప్రతినిధి హేమశ్రీ)**

69వ తెలంగాణ రాష్ట్ర ఎస్.జి.ఎఫ్.ఐ. అండర్ -17 రాష్ట్ర వాలీబాల్ ఛాంపియన్‌షిప్ అక్టోబర్ 16 నుండి 18 వరకు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఘనంగా నిర్వహించబడింది. ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టు అద్భుత ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించింది. మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని విద్యార్థులు అద్భుతమైన ఆటతో ప్రత్యేక గుర్తింపు పొందారు. వాలీబాల్ కోచ్ వాసు శిక్షణలో ఈ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు వై.రిషి వర్మ,కె.సామ్యూల్,బి.సిద్దు ఎం.రామ్‌చరణ్,కె.రాజు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం. మరియు సిబ్బంది విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఉన్నతాధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే సహించం రెండేళ్లయినా కొందరు అధికారుల తీరు మారలేదు-రేవంత్ సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు పనుల పురోగతిపై సీఎస్ నిరంతరం సమీక్ష చేయాలి ఫైళ్లు ఆగిపోకుండా చర్యలు తీసుకోవాలి-సీఎం రేవంత్ కేంద్ర నిధులు, గ్రాంట్ల కోసం చర్యలు ప్రారంభించాలి ప్రతివారం సీఎస్, CMO అధికారులు నివేదిక ఇవ్వాలి-సీఎం

# అమరావతి మంచి వాతావరణంలో చర్చలు జరిగాయి.




**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరాం.. 2018, 2019కి సంబంధించి రెండు డీఏలు చెల్లించాలని కోరాం పీఆర్సీపై హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తితో త్రిసభ్య కమిటీ వేయాలని కోరాం. ఉద్యోగులు, పోలీసులకు దీపావళి కానుక ఇస్తారనే నమ్మకం ఉంది. దీపావళి కానుకపై ఇవాళ సీఎం ప్రకటన చేస్తారని ఆశిస్తున్నాం : ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ.

# ఒక్క వార్నింగ్‌తో 75 గంటల్లో 303 నక్సలైట్లు సరెండర్ ప్రధాని మోదీ సంచలన కామెంట్స్




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

ప్రధాని నరేంద్ర మోదీ నక్సలిజం, జాతీయ భద్రత, యువత భవిష్యత్తుకు సంబంధించిన కీలక వ్యాఖ్యలు చేశారు. నక్సలిజం అనేది కేవలం పదం మాత్రమేనని.. వాస్తవానికి అది మావోయిస్టు ఉగ్రవాదం అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఈ ఉగ్రవాదాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నించారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి చెందిన అర్బన్ నక్సల్స్ వ్యవస్థ ఇప్పటికీ బలంగా ఉందని ప్రధాని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ఈ ఉగ్రవాదం గురించి దేశ ప్రజలకు తెలియకుండా అర్బన్ నక్సల్స్ అనే వ్యవస్థ పెద్ద ఎత్తున దాచిపెట్టే పని చేసిందన్నారు చాలా మంది మావోయిస్టు ఉగ్రవాద బాధితులు తమ కాళ్లు, చేతులు పోగొట్టుకుని ఢిల్లీకి వచ్చినా.. వారి బాధను బయటి ప్రపంచానికి తెలియకుండా ఈ కాంగ్రెస్ వ్యవస్థ అడ్డుకుందని మోదీ ఆరోపించారు. రాజ్యాంగాన్ని తలపై పెట్టుకుని తిరిగేవాళు ... ఇప్పటికీ మావోయిస్టులను రక్షించడానికి ప్రయత్నిస్తున్నారని పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధాని విమర్శలు గుప్పించారు. మావోయిస్టులు అభివృద్ధిని అడ్డుకున్నారని అన్నార

# కొండా సురేఖ, పొన్నం పదవులు తీసేస్తే ఈటల ఊరుకోరు !



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

తెలంగాణలో బీసీల రాజకీయాలు భిన్నంగా సాగుతున్నాయి. రిజర్వేషన్ల కోసం అన్ని పార్టీలు మద్దతు ప్రకటించడంతో బంద్ జరుగుతోంది అనిపించారు. అయితే ఈ బంద్ అంతా రాజకీయ నేతల హడావుడిలోనే కనిపిస్తోంది. ఆ హడావుడిలోనూ ఎవరి అజెండా వారు అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయాలపైనా ఇతర పార్టీల నేతలు కామెంట్లు చేయడం ఇక్కడ స్పెషాలిటీ. వివాదాల్లో ఇరుక్కున్న కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లను మంత్రి పదవుల నుంచి తప్పిస్తే తాము ఊరుకోబోమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ప్రకటించారు. మొత్తం బీసీ వర్గాలకు ఆ ఇద్దరు మంత్రుల్ని ఆయన ప్రతినిధుల్ని చేసేశారమో కానీ ఈ ప్రకటన కాస్త విచిత్రంగా ఉందని బీజేపీలో గుసగుసలు ప్రారంభమయ్యాయి. అయినా కొండా సురేఖ, పొన్నంలను తప్పించినా .. సామాజిక సమీకరణాలను చూసుకుని మరో బీసీ నేతలకే అవకాశం కల్పిస్తారు. అప్పుడు వారు బీసీ కాకుండా పోతారా? బీసీ రిజర్వేషన్ల రాజకీయాలను మెల్లగా రెడ్డి వర్సెస్ బీసీ అన్నట్లుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా ఈటల రాజేందర్ కూడా తన వంతు రాజకీయం చేస్తున్నారు. ఇక్కడ కొసమెరుపేమిటంటే..ఆటల రాజేందర్ భార్య రెడ్డి సామాజికవర్గం కావడంతో.తన పిల్లలకు రెడ్డి అని పేర్లు పెట్టారు.కానీ ఆయన బీసీ రాజకీయాల్లో ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారు.

# అగ్ని కీలల్లో ఎంపీల నివాస సముదాయం

న్యూఢిల్లీ : దేశ రాజధానిలో రామ్ మనోహర్ లోహియా (ఆర్ఎంఎల్) ఆస్పత్రికి ఎదురుగా పలువురు పార్లమెంట్ సభ్యులు నివసించే గృహ సముదాయాల కాంప్లెక్స్‌లో శనివారం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కొందరు చిన్నారులు గాయపడినట్లుగా స్థానికులు తెలిపారు. కానీ అగ్నిమాపక సిబ్బంది మాత్రం ఎవ్వరూ గాయపడలేదని పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం 1.22 గంటల సమయంలో బాబా ఖరగ్ సింగ్ మార్గ్ వద్ద గల బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్ వద్ద ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. 14 అగ్నిమాపక యంత్రాలతో మధ్యాహ్నం 2.10 గంటల కల్లా మంటలను అదుపు చేశామని సంబంధిత అధికారులు తెలిపారు. అయితే ఈ ప్రమాదానికి బాణాసంచా పేల్చడాన్ని కారణంగా చెబుతున్నారు. ఈ ప్రమాదం డాక్యుమెంట్లు, దుస్తులు, సామాను, ఆభరణాలు ఇలా అన్నీ పూర్తిగా దగ్ధమైపోయాయని, కేవలం కట్టుబట్టలతో మిగిలామని ఉత్తరాఖండ్ ఎంపి పిఎ కమల్ చెప్పారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా బీసీ బంద్ విజయవంతం. మంత్రి వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్.ఆర్టీసీక్రాస్ రోడ్ పక్కన ముషీరాబాద్ డిపో2 వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన మంత్రి వాకిటి శ్రీహరి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, పోషకా రెడ్డి చైర్మన్ శివసేనారెడ్డి,కాంగ్రెస్ నాయకులు బీసీ 42% రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పని బిల్లులను కేంద్రం వెంటనే ఆమోదం తెలిపి 9%ష్ర% షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులంతా రోడ్ పైకి వచ్చి బంద్లో పాల్గొన్నారు మంత్రివర్గం మొత్తం ఈ బంద్లో పాల్గొనింది కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్న సందర్భంలో బీసీల్లో వెనుకబాటుతనానికి గురి అవ్వటానికి కారణాలు ఏంటి...

ఇంకా ఈ దేశంలో ఏ సామాజిక వర్గాలు అసెంబ్లీ,పార్లమెంట్లో అడుగు పెట్టలేదు వారికి ఏ విధంగా న్యాయం చేయాలి...

బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ద్వారా రాజకీయ,విద్య,ఉద్యోగ,ఆర్థిక అంశాల్లో బీసీలు పైకి తీసుకొని రావాలన్న రాహుల్ గాంధీ ఆలోచనతో రాష్ట్రంలో కులగణన చేపట్టడం జరిగింది

ఆనాడు రోటి, కపడ, మక్కాన్ గరీబీ హటావో అని ఆనాడు ఇందిరాగాంధీ అన్నారు

గరీబి హటావో ద్వారా సమానత్వం రావాలనే ఉద్దేశం ఆరోజు పేదోనికి ఇల్లు,ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలన్న ఆలోచన ఇందిరాగాంధీది

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు నీళ్లు,నిధులు,నియామకాలు లేకుండా పోయాయి ఆంధ్రా ప్రాంతం వాళ్ళు ఇక్కడ ఉన్న వనరులు తీసుకొని పోతున్నారని.... తెలంగాణ ప్రాంతం వారు అన్యాయం గురి అవుతున్నారని వారికి న్యాయం చేయాలని ఆలోచన సోనియా గాంధీ తెలంగాణ ఇస్తా అని మాట ఇచ్చి ఆంధ్రాలో ఒక్క కౌన్సిలర్ సీటు కూడ గెలవదు అని తెలిసి తెలంగాణ ఇచ్చింది ఒక ఓటు రెండు రాష్ట్రాలు అని బీజేపీ లాగ డబుల్ గేమ్ ఆడలేదు ఎంత నష్టం జరిగిన ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రాన్ని 14 ముఖ్యమంత్రులు పాలిస్తే కేవలం 60వేల కోట్లు అప్పు అయింది కేసీఆర్ పాలించిన 10 ఏళ్లలో 7.5 లక్షల అప్పు చేశారు తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తించి అధికారం ఇచ్చారు ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరిస్తున్నాం కాలేశ్వరం లాంటి ప్రాజెక్టులు కట్టి లక్షల కోట్లు నీల్లపాలు చేసే ఆలోచన ఒకరిది అయితే ఎవరికి ఎంతో వారికి అంత వాటా దక్కాలి అన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాహుల్ గాంధీ ఆలోచన మేరకు కులగణన చేసి రెండు బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగింది అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు పెంచుకోవచ్చు అని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన అధికారం ద్వారా వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలన్న గట్టి సంకల్పం కాంగ్రెస్ పార్టీది కొంతమంది అడుగడుగునా కులగణనను అడ్డుకునే ప్రయత్నం చేశారు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేస్తే కెసిఆర్ హరీష్ రావు కేటీఆర్ ఈ సర్వేలో పాల్గొనలేదు ఎంపారికల్ డాటా ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయాల్లో 42% రిజర్వేషన్లు ఇస్తామని బిల్లులు ప్రవేశ పెట్టాం ఉభయ సభల్లో బిల్లులు ప్రవేశపెట్టి గవర్నర్ వద్దకు ఆమోదం కోసం పంపిస్తే అవకాశమన్న సరే ఆమోదం తెలపకుండా అడ్డుపడుతున్నారు తెలంగాణలో 8 మంది ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు కలిగిన బిజెపి పార్టీ ముందుండి మీరే లీడ్ తీసుకొని మోడీని ఒప్పించాలి బీసీలకు న్యాయం చేయాలని కోరాం....అయిన ఎవరు ముందుకు రాలేదు కాంగ్రెస్ పార్టీ చేసిందా బిజెపి పార్టీ చేసిందా అని కాదు ఎవరు గెలిచినా బీసీ బిడ్డలు గెలుస్తారన్న ఉద్దేశం ఈ బిల్లుల ముఖ్య ఉద్దేశం స్థానిక సంస్థల, మున్సిపాలిటీలో బీసీలకు అవకాశం వస్తే వారు రాజకీయంగా అభివృద్ధి చెందుతారు అనే ఈ కార్యక్రమం తీసుకున్నాం టిఆర్ఎస్ పార్టీ 2018 లో 50% పరిధిలోనే ఉంటామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చట్టం తీసుకొచ్చారు ఆరోజు క్యాబినెట్లో తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్ వాళ్లు 50% క్యాప్ ఒప్పుకొని బీసీలకు అన్యాయం చేశారు ఈరోజు ప్రభుత్వం పైన బట్టకాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారు ఈ వేదిక ద్వారా బిజెపి, బిఆర్ఎస్ పార్టీల్లో ఉన్న బీసీ నాయకులను కోరుతున్నా ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ 42% రిజర్వేషన్లు తీసుకోలేము గ్రామం నుండి పట్టణం దాకా బీసీ ఉద్యమం నడుస్తుంది బీసీలకు వ్యతిరేకంగా పోయి ఈ ఉద్యమంలో కొట్టుకపోవద్దని హెచ్చరిస్తున్నాను ఖబర్దార్ బీసీ బిల్లుకు ఎవరు అడ్డురాకూడదు ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీ బిల్లును ముందుకు తీసుకెళుతుంది తమిళనాడులో బీసీ రిజర్వేషన్లు పెంచినప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది ఇది న్యాయపరమైన డిమాండ్ అని ఆమోదించి 9%ష్ర% షెడ్యూల్లో పెట్టడం జరిగింది అన్ని సామాజిక వర్గాలు కలిసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని డిమాండ్ చేస్తున్నారు బీసీ రిజర్వేషన్లు అమలు అయితే కాంగ్రెస్ పార్టీ కి క్రెడిట్ వస్తుందని ఆలోచన చేయకుండా బీసీలకు న్యాయం జరుగుతుందని ఆలోచన చేయండి ఈ ఉద్యమం ఆరంభం మాత్రమే

# బీసీ రిజర్వేషన్ల కోసం దమ్మాయిగూడలో బీఆర్ఎస్ నిరసన!

## పార్టీ అధినేత కేసీఆర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి పిలుపు మేరకు ఆందోళన





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ అక్టోబర్ 18బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపునకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ నేపథ్యంలో, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేసీఆర్ మరియు మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ఆదేశాల మేరకు శనివారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని బండ్లగూడలో బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బీసీల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ తమ పోరాటాన్ని కొనసాగిస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు బండ్లగూడలో గుమిగూడి బీసీ రిజర్వేషన్ల ఆవశ్యకతను తెలియజేస్తూ నినాదాలు చేశారు. నిరసనకారులు 'జై తెలంగాణ, జై కేసీఆర్, జై కేటీఆర్, జై మల్లన్న' అంటూ నినాదాలు చేస్తూ బీసీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దమ్మాయిగూడ మున్సిపల్‌లో బీసీ బంద్‌ను విజయవంతం చేయడంలో బీఆర్ఎస్ నాయకులు చురుకైన పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కీలక నినాదాలు: జై తెలంగాణ, జై కేసీఆర్, జై కేటీఆర్, జై మల్లన్న.

# ఒకవైపు అడ్డుకుంటూ మరోవైపు బంద్‌లో పాల్గొంటారా? కొండా సురేఖ

**స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్రవ్యాప్త బంద్**
**ఆందోళనలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ**
**బీసీ రిజర్వేషన్లు ఆగడానికి బీజేపీనే కారణమని ఆరోపణ**
**గవర్నర్ సంతకం చేయకుండా బిల్లును కేంద్రానికి పంపారన్న మంత్రి**
**బంద్‌లో పాల్గొంటూ బీజేపీ డ్రామాలు ఆడుతోందని విమర్శ**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రిజర్వేషన్ల అమలును అడ్డుకున్నదే బీజేపీ అని, ఇప్పుడు అదే పార్టీ బంద్‌లో పాల్గొంటూ డ్రామాలు ఆడుతోందని ఆమె ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో బీసీ జేఏసీ ఈరోజు రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్‌కు మద్దతుగా మంత్రి కొండా సురేఖ, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌తో కలిసి రేత్‌ఫైల్ బస్టాండ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ బీజేపీ తీరుపై మండిపడ్డారు. తమ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో పూర్తి చిత్తశుద్ధితో ఉందని కొండా సురేఖ స్పష్టం చేశారు. "సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము చట్టసభల్లో బిల్లును ఆమోదించి, ఆర్డినెన్స్ కూడా జారీ చేశాం. గవర్నర్ గారు ఒక్క సంతకం పెట్టి ఉంటే ఈ సమస్యే ఉండేది కాదు. కానీ, బిల్లును ఆపాలనే కుట్రతోనే దానిని కేంద్రానికి పంపారు" అని ఆమె ఆరోపించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వం జీవో జారీ చేస్తే, బీజేపీ నేతలే కోర్టుకు వెళ్లి దానికి అడ్డుపడ్డారని ఆమె గుర్తుచేశారు. ఒకవైపు చట్టపరంగా అడ్డంకులు సృష్టిస్తూ, మరోవైపు ఇప్పుడు బీసీల కోసం చేపట్టిన బంద్‌లో పాల్గొనడం




వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మంత్రి కొండా సురేఖ విమర్శించారు.

# ఏసీబీ వలలో తుగ్గలి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ

**రూ.13 వేల లంచం పుచ్చుకుంటూ అడ్డంగా దొరికిన ఏ ఈ**
**బిల్లు ఫైలు క్లియరెన్స్ కోసం లంచం డిమాండ్.**
**వల పన్ని ఏఈని పట్టుకున్న ఏసీబీ అధికారులు..**



**తుగ్గలి మండలం నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

దీపావళికి ముందే తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో అవినీతి బాంబులు పేలాయి. వరుసగా ఎక్కడో ఒకచోట ప్రభుత్వ అధికారులు ఏసీబీకి చిక్కుతున్నా అధికారుల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. పత్తికొండ లోని పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయం లో లంచం తీసుకుంటూ ఓ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. ఆర్డబ్ల్యుఎస్ ఏఈ నరేష్ తుగ్గలి ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరు గా ప చేస్తున్న ఏఈ నరేష్ రూ 13 వేల లంచం పుచ్చుకుంటూ ఏసీ అధికారులకు పట్టుబడ్డాడు. ఎస్సీ కాలనీకి గ్రావెల్ రోడ్ బిల్లుల ఫైల్ క్లియరెన్ కోసం తుగ్గలి గ్రామానికి చెందిన ఎంపిటిసి రాజు ను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ యం బుక్ రికార్డు చేయాలంటే రూ 13 వేలు డబ్బు ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేశాడు. అంత ఇచ్చుకోలేనని చెప్పినప్పటికీ వినిపించుకోకుండా డబ్బులు ఇస్తేనే రికార్డు నమోదు చేస్తానని చెప్పాడు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ .రోడ్డు వర్క్ చేసి ఏడాదై గా ఎం బుక్ రికార్డు చేయక న్యాయబద్ధంగా చేయాల్సిన పని అనవసర తత్సరం చేస్తూ వేధించినట్లు తెలుస్తోంది. దీంతో విసిగిపోయిన బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం పక్క ప్లాన్ ప్రకారం ముందుగానే ఎంపీటీసీ రాజుకు ఏసీబీ అధికారులు కరెన్సీ నోట్లకు రసాయనాలు పూసి బాధితుడు చేతికి ఇచ్చారు.ఆ కరెన్సీనోటను తీసుకెళ్లి బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ కు అందజేశారు. వెంటనే ఏసీబీ డీఎస్పీ కృష్ణారెడ్డి బృందం, ఏఈ నరేష్ ఏసీబీ అధికారులకు అడ్డంగా చిక్కాడు.అనంతరం పట్టుబడిన అవినీతి అధికారిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.విషయం స్థానికంగా పెద్ద సంచలనం అయ్యింది.. లంచాలకు రుచి మరిగిన అవినీతి అధికారుల వెన్ను లో వణుకు మొదలయ్యింది.లంచం ఏ ఉద్యోగి డిమాండ్ చేసిన కఠిన చర్యలు తప్పవని ఏసీబీ డిఎస్పి కృష్ణారెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచ0 డిమాండ్ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారిని గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# వైన్స్ షాపులకు 60 వేల దరఖాస్తులు ఒక్కో షాపునకు సగటున 23 దరఖాస్తులు 23న లక్కీ డిప్

**ఒక్కో దరఖాస్తుకు 3 లక్షల ఫీజు**
**అప్లికేషన్ ఫీజుగా సర్కారుకు 18 వందల కోట్లు**
**2,620 మద్యం షాపులకు టెండర్లు**




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శనివారంబి (అక్టోబర్ 18) సాయంత్రం 4 గంటల వరకు 60 వేల దరఖాస్తుల వచ్చాయి. లాటరీ పద్ధతిలో లైసెన్సులు కేటాయించేందుకు అబ్కారీ శాఖ సెప్టెంబర్ 25న నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. నిన్నటి వరకు మందకొడిగా దరఖాస్తుల పర్వం కొనసాగింది. శుక్రవారం (అక్టోబర్ 17) ఒక్క రోజే 25 వేల దరఖాస్తులు వచ్చాయి.బి శనివారం మరో పది వేల మంది వైన్స్ షాపుల కోసం అప్లికేషన్లు పెట్టుకున్నారు. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల చొప్పున నాన్ రిఫండెబుల్ ఫీజును వసూలు చేసింది. దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి 18 వందల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన మద్యం టెండర్లకు లక్షా 32 వేల దరఖాస్తులు వచ్చాయి. వీటి ద్వారా 2,645 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ సారి రూ. 3 వేల కోట్ల అప్లికేషన్ ఫీజు వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. 2023లో అసెంబ్లీ, 2024లో పార్లమెంటు ఎన్నికలు ఉండటంతో భారీగా దరఖాస్తులు వచ్చాయనే వాదన ఉంది. దీనికి తోడు అప్లికేషన్ ఫీజు కూడా రూ. రెండు లక్షలుగా ఉండటం కూడా కారణమంటున్నారు. ఈ సారి దానిని రూ.3 లక్షలకు పెంచారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అయినప్పటికీ దర ఖాస్తుల సంఖ్య బాగా పడిపోవడం గమనార్హం. అక్టోబర్16 వరకు 20 రోజుల్లో సుమారు 25 వేల దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. శుక్రవారం రాత్రివరకు మరో 25 వేల దరఖాస్తులు రావడంతో మొత్తం దరఖాస్తులు 50వేల వరకు చేరాయి. శనివారం మరో పది వేల దరఖాస్తులు వచ్చాయి. ఇదిలా ఉండగా హైదరాబాద్ లోని ఒక మద్యం దుకాణానికి కేవలం ఒకే ఒక్క దరఖాస్తు వచ్చినట్టు తెలిసింది. రిజర్వుడ్ దుకాణాలకూ గతంతో పోల్చితే దరఖాస్తులు తగ్గినట్టు సమాచారం. వ్యాపారులు సిండికేట్లుగా మారి కొన్నే దరఖాస్తులు వేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

# పెరిగిన నిరుద్యోగ రేటు

న్యూఢిల్లీ : దేశంలో గ్రామీణ నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో గత నెలలో కార్మిక మార్కెట్లు ఊపందుకోలేకపోయాయి. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఒ) విడుదల చేసిన నెలవారీ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పిఎల్ఎఫ్ఎస్) డేటా ప్రకారం సెప్టెంబరులో నిరుద్యోగ రేటు పెరిగింది. ఆగస్టులో 5.1 శాతంగా ఉన్న ఈ రేటు గత నెలలో 5.2 శాతంగా నమోదైంది. గ్రామీణ ప్రాంతాల్లో పదిహేను సంవత్సరాలకు పైబడిన వారిలో నిరుద్యోగ రేటు ఆగస్టులో 4.3 శాతం ఉండగా సెప్టెంబర్ నాటికి 4.6 శాతానికి పెరిగింది. జూన్ తర్వాత నిరుద్యోగ రేటు ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి. పట్టణ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి కన్పిస్తోంది. ఆగస్టులో 6.7 శాతంగా ఉన్న నిరుద్యోగం సెప్టెంబరులో 6.8 శాతానికి పెరిగింది. ఇదే కాలంలో పురుషుల్లో నిరుద్యోగ రేటు ఐదు శాతం నుంచి 5.1 శాతానికి, మహిళల్లో 5.2 శాతం నుంచి 5.5 శాతానికి పెరిగింది. పనిచేస్తున్న లేదా పని కోసం వెతుకుతున్న వారిని సూచించే లేబర్‌ఫోర్స్ పార్టిసిపేషన్ రేటు (ఎల్ఎఫ్‌పీఆర్) కూడా 55 శాతం నుంచి 55.3 శాతానికి చేరింది.

# రాజేంద్రనగర్ లో ఏసీబీ సోదాలు..



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

హిమాయత్ సాగర్ విద్యుత్ శాఖ ఏ ఈ అమర్ సింగ్ నాయక్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ.. ఓ కాంట్రాక్టర్ నుండి రూ.40 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ ఏ ఈ అమర్ సింగ్ నాయక్

# రేబీస్ వ్యాక్సిన్ తీసుకున్న రేణు దేశాయ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

ప్రముఖ నటి, నిర్మాత రేణు దేశాయ్ రేబీస్ టీకా తీసుకుంటున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. సాధారణంగా వ్యాక్సిన్లు తీసుకున్నప్పుడు ఫొటోలు, వీడియోలు రికార్డ్ చేయనని.. ఈసారి మాత్రం అవగాహన కల్పించే ఉద్దేశంతోనే ఇలా చేశానని తెలిపారు. జంతువులను పెంచుకునే వ్యక్తులు, పశువైద్యులు తప్పనిసరిగా తమ టీకా రికార్డులను నిర్వహించుకోవాలని, ఇంజెక్షన్లు నిర్ణీత సమయానికి తీసుకోవాలని సూచించారు.

# హాలో బ్యాచ్ మేట్ కుశలమా



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

ఒకరేమో బీఎస్ఎఫ్ డీజీ దల్జిత్‌సింగ్ చౌదరి. మరొకరేమో ఆంధ్రప్రదేశ్ జైళ్లశాఖ డీజీ అంజనీకుమార్. ఈ ఇద్దరు సీనియర్ ఐపీఎస్‌లది 1990బ్యాచ్. చౌదరి ఉత్తర్‌ప్రదేశ్ కేడర్ కాగా.. అంజనీకుమార్ ఏపీ కేడర్‌లో కొనసాగుతున్నారు. వీరిద్దరు హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో శుక్రవారం జరిగిన 77వ ఆర్ఆర్ బ్యాచ్ ఐపీఎస్ ప్రొబేషనర్ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎవరి పనుల్లో వారు బిజీగాఉన్న బ్యాచ్‌మేట్‌లిద్దరూ సుదీర్ఘకాలం తర్వాత ప్రత్యక్షంగా కలుసుకోవడంతో హా పరస్పరం కుశలప్రశ్నలు వేసుకున్నారు.


# రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ కోసం ఆస్తులమ్ముకున్నారట!

**హైదరాబాద్ నివాస్ న్యూస్**



అక్టోబర్ 18 కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం ఆస్తులమ్ముకున్నానని.. ఆ పార్టీ కోసం సర్వం త్యాగం చేస్తే తనను మోసం చేశారని ప్రకటించేశారు. ఆయన ప్రకటనతో కాంగ్రెస్ నేతలు కూడా నిజమా అని నవ్వుకుంటున్నారు. ఎందుకంటే ఆయన కాంగ్రెస్ పార్టీని బతికించడానికి ఆస్తులు అమ్ముకున్నారో లేదో కానీ పీక పిసికి చంపడానికి మాత్రం ప్రయత్నం చేసింది మాత్రం కళ్ల ముందటే ఉందని గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని అసలు లేకుండా చేయడానికి అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు మునుగోడు ఉపఎన్నిక తేవాలని బీజేపీ నిర్ణయించింది. అనుకున్నదే తడవుగా..కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. అప్పుడు రాజీనామా చేయాల్సిన అవసరమే లేదు. ఏడాదిలో ఎన్నికలు ఉంటే. ఉపఎన్నిక తీసుకు రావాల్సిన అవసరం లేదు. అప్పటికే కుదేలైన కాంగ్రెస్ పార్టీని .. అప్పుడే పగ్గాలు చేపట్టిన రేవంత్ రెడ్డి కూడా కాపాడలేరని నిరూపించేందుకు ఆ ఉపఎన్నిక తెచ్చారు. ఆ ఎన్నికల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ చేసిన రాజకీయం అందరూ చూశారు. వెంకటరెడ్డి కూడా కాంగ్రెస్ గెలవదు..అని ప్రచారం చేయకుండా.. సోదరుడికి తెర వెనుక పని చేశారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్న వాతావరణం ఏర్పడిన తరవాతనే కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కోసం ఆయన ఏనాడూ పని చేసింది లేదు. రాహుల్ గాంధీ సభలకూ డబ్బులు ఖర్చు ఎందుకు అని దూరంగా ఉన్నారు. ఐదు సంవత్సరాల పాటు కాంగ్రెస్ ఏమ్మెల్యేగా పార్టీ కార్యక్రమాలు చేపట్టలేదు. మరి కాంగ్రెస్ కోసం ఆయన ఎప్పుడు ఆస్తులు అమ్ముకున్నారో ఆయనకే తెలియాలని.. ఇతర నేతలంటున్నారు. ఇంకా చెప్పాలంటే.. కోమటిరెడ్డి బ్రదర్స్ కుబేరులు అవడానికి కారణం కాంగ్రెస్ పార్టీనేనని అంటున్నారు.

# విద్యార్థులకు డబ్బులు తిరిగి చెల్లిస్తేనే మోహన్‌బాబుకు గౌరవం !



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

మోహన్ బాబు యూనివర్సిటీ విద్యార్థుల వద్ద మూడేళ్లలో రూ. 26 కోట్లు అదనంగా ఫీజులు వసూలు చేసిందని అధికారికంగా ఆడిట్ లెక్కల ద్వారా తేలింది. దీన్ని ఆ సంస్థ ఖండించడం లేదు. స్వచ్ఛందంగా కట్టారనో.. మరో కారణమో చెబుతోంది. ఉన్నత విద్యాకమిషన్ ఇచ్చిన నోటీసులు, రిపోర్టులపై స్టే తెచ్చుకుంది.కానీ ఆ స్టే గడువు ముగిసిపోయింది. ఇప్పుడు విద్యార్థులకు ఫీజులు తిరిగి చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ వివాదం బయటకు వచ్చిన తర్వాత మోహన్ బాబు యూనివర్శిటీలో చదువుకున్న పిల్లల తల్లిదండ్రులు చాలా మంది .. అక్కడి ఫీజుల దోపిడీపై యూట్యూబ్ చానళ్లతో మాట్లాడుతూ చాలా నెగెటివ్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రతీ దానికి డబ్బుతో ముడిపెట్టి.. వసూళ్లు చేయడం కామన్ అనేది ప్రధానంగా వస్తున్న కంప్లైంట్. ఇంకా విచిత్రం ఏమిటంటే దానికి క్రమశిక్షణ అని పేరు పెడుతున్నారని అంటున్నారు. క్రమశిక్షణ నేర్పాలి కానీ ఆ పేరుతో డబ్బులు వసూలు చేస్తే ఎలా అన్నది చాలా మంది కంప్లైంట్.

ఇక అనుమతించిన దాని కంటే ఎక్కువ ఫీజులు వసూలు చేయడం కూడా నేరమే. రాజకీయంగా పలుకుబడి ఉందని లేదా సినీ రంగంలో ఓ పెద్ద ఫ్యామిలీ అని..తాము ఏం చేసినా పెద్దగా ఎవరూ పట్టించుకోరు అనుకుంటే.. కష్టమే. వ్యవస్థలు తమ పని తాము చేసుకుంటాయి. కానీ ఇక్కడ మోహన్ బాబు గౌరవం కూడా ఇమిడి ఉంది. ఇప్పటికే ఆయన కుటుంబం చాలా వివాదాల్లో ఉంది.

ఆ వివాదాల్లో కూడా యూనివర్శిటీ విద్యార్థులను దోచుకుంటున్నారన్న ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు విచారణలో అవే బయటకు వచ్చాయి. ఇలాంటి సమయంలో విద్యార్థుల వద్ద అదనంగా వసూలు చేసిన డబ్బును వారికి తిరిగి చెల్లించడం ద్వారానే మోహన్ బాబుకు కాస్త గౌరవం దక్కుతుంది. లేకపోతే ఆయన యూనివర్శిటీ గుర్తింపును కూడా కోల్పోయే ప్రమాదం ఉంది.

# తెలంగాణ బంద్ ప్రశాంతం రోడ్కెక్కిన బస్సులు జె బి ఎస్ నుంచి మొదలైన ప్రయాణాలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్**




అక్టోబర్ 18స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలనే ప్రధాన డిమాండ్?తో బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) శనివారం రాష్ట్ర వ్యాప్తంగా చేసిన బంద్ ప్రశాంతంగా ముగిసింది.బి బంద్ కారణంగా ఉదయం నుంచి ఆర్టీసీ డిపోలకే పరిమితమైన బస్సులు సాయంత్రం 5 గంటల నుంచి రోడ్డెక్కాయి. హైదరాబాద్ జేబీఎస్ నుంచి కరీంనగర్, సిరిసిల్ల, నిజామాబాద్, కామారెడ్డి, బాన్సువాడ, బోధన్, మెదక్, వేములవాడ, యాదగిరిగుట్ట, బాన్సువాడ, సిద్ధిపేట, గజ్వేల్.. ఇలా తెలంగాణలోని ప్రధాన ప్రాంతాలకు బస్సులు బయల్దేరాయి. 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో శనివారం తెలంగాణ బంద్ జరిగింది. బీసీ సంఘాల జేఏసీ విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు సీపీఎం, సీపీఐ లాంటి లెఫ్ట్ పార్టీలు, ప్రజా, స్టూడెంట్ యూనియన్లు మద్దతు ప్రకటించి, స్వయంగా పాల్గొన్నాయి. శనివారం రాష్ట్రవ్యాప్తంగా దుకాణాలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. ఆర్టీసీ బస్సులు కూడా నడపొద్దని పిలుపునివ్వ డంతో బస్సులు రోడ్డెక్కలేదు. రాజ్యాంగ సవరణ ద్వారానే 42శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత లభిస్తుందని, ఇందుకోసం బీజేపీపై ఒత్తిడి తీసుకువస్తామని, కాంగ్రెస్పై కూడా పోరాడు తామని జేఏసీ నేతలు స్పష్టంచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 9 జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ కొందరు హైకోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం జీవో అమలుపై స్టే విధించింది. దీంతో స్థానిక ఎన్నికలు తాత్కాలికంగా వాయిదా పడ్డాయి. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లగా.. హైకోర్టులోనే తేల్చుకోవాలని తేల్చి చెప్పింది. 50 శాతం రిజర్వేషన్ల పరిమితితో ఎన్నికలు నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ పరిణామాలతో బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మరింత పీటముడి బిగుసుకున్నది. ఈ నేపథ్యంలోనే న్యాయస్థానాల తీర్పుల పట్ల బీసీ సంఘాలు తీవ్ర అసంతృప్తిని, ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. జీవో 9పై హైకోర్టు స్టే విధించడం, సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వ పిటిషన్?ను పక్కన పెట్టడంతో.. బీసీ సంఘాలు తమ పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా ఏకతాటి పైకి వచ్చిన బీసీ సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడి శనివారం రాష్ట్ర బంద్ నిర్వహించాయి.

## నన్ను నమ్మండి, వ్యూహాలు నాకు వదిలేయండి" అని పవన్ కళ్యాణ్ చెప్పిన మాటలు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

ఎన్నికల వరకు మాత్రమే కాదు, ప్రస్తుత పరిస్థితుల్లోనూ, భవిష్యత్తులో కూడా వర్తిస్తాయి. ఆయన మాట్లాడే ఏ మాట వెనుకైనా... చూపించే ఆప్యాయత, ఇచ్చే భరోసా, చేసే పొగడ్త, ప్రదర్శించే కోపం వెనుకైనా ఒక అర్థం, పరమార్థం, నిగూఢార్థం ఉంటాయి. అర్థం చేసుకుని ఆయన్ని అనుసరిస్తే అందమైన భవిష్యత్తు ఉంటుంది. లేకపోతే సూర్యునిపై ఉమ్మేసిన ఫలితం దక్కుతుంది.

## 40,000 రూ. లంచం తీసుకుంటూ, ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు



**వికారాబాద్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

అధికారులకు పట్టుబడిన వికారాబాద్ జిల్లాలోని పరిగి అటవీ రేంజ్ కార్యాలయంలోని "అటవీ రేంజ్ అధికారి – బొల్లుమల్ల సాయికుమార్, అటవీ సెక్షన్ అధికారి – మొహమ్మద్ మొయినుద్దీన్ మరియు డ్రైవర్ (పొరుగు సేవలు) – బాలనగరం బాలకృష్ణ.

## పైనున్నవాళ్ళ నాన్న ఆత్మ శాంతించాలని ప్రత్యర్థిని నరికి చంపాడు పోలీసుల విచారణ లో అసలు నిజాలు



**గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

అమర్తలూరు మండలం కోరు తాడిపర్రులో జుటూరి తిరుపతిరావు, గండికోట క్రిష్ణమూర్తి మధ్య ఐదేళ్ల క్రితం ఆధిపత్య పోరు మొదలైంది. ఇద్దరి కుటుంబాల మధ్య సంబంధ బాంధవ్యాలున్నాయి. అయినప్పటికీ ఒక కుటుంబంపై మరొక కుటుంబానికి కక్షలు మొదలయ్యాయి. రాములవారి గుడి మేనేజ్‌మెంట్ విషయంలోనూ తిరుపతిరావు, క్రిష్ణమూర్తి ఢీ అంటే ఢీ అంటూ తలపడ్డారు. అయితే తిరుపతిరావే మేనేజ్‌మెంట్ దక్కించుకున్నాడు. చందాలు వసూలు చేయడం దగ్గర నుంచి.వాటిని ఖర్చు చేసే వరకూ తిరుపతిరావు మాటే చెల్లుబాలు అవుతూ వచ్చింది. ఇక గ్రామానికి చెందిన చేపల చెరువుల విషయంలోనూ తిరుపతిరావే పై చేయి సాధించాడు. దీంతో క్రిష్ణమూర్తి ఈ విషయాలన్నీ కొడుకు సుబ్బారావుకి చెప్పి బాధపడేవాడు. తన బంధువైన తిరుపతిరావు పెత్తనం చేయడం తాము ఎన్ని సార్లు పై చేయి సాధించాలని అనుకున్నా కుదరకపోవడంతో ఆ కుటుంబంపై క్రిష్ణమూర్తి, సుబ్బారావులకు కక్ష పెరిగింది. అయితే కొద్దీ కాలం క్రితం క్రిష్ణమూర్తి చనిపోయాడు. ఇకగ్రామంలో గొడవలు జర

## దర్శకుడు రామ్ గోపాల్ వర్మపై కేసు



**రాజమహేంద్రవరం నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

సినీ దర్శకుడు రాంగోపాల్‌వర్మపై రాజమహేంద్రవరం మూడోపట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో యువతను పెడదోవ పట్టించేలా అతని వ్యాఖ్యలు ఉన్నాయంటూ హౌరాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు రాంగోపాల్‌వర్మతో పాటు, ఓ వ్యాఖ్యాతపై కేసు నమోదు చేశారు.

## 'సాగర్'లో గవర్నర్ కుటుంబం పర్యటన

విజయపురిసౌత్ (పల్నాడు జిల్లా) : నాగార్జున సాగర్‌లోని పర్యాటక కేంద్రాలను రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం సందర్శించారు. గవర్నర్‌కు గౌతమ బుద్ధుని ప్రతిమను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అందజేసి స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్, ఆయన కుటుంబం లాంచీలో ప్రయాణించి బుద్ధుని మ్యూజియంను, అందులోని పురాతన శిల్పాలను, ప్రతిమలను తిలకించింది. రాతి పనిముట్లు, మట్టి కుండలు, తొమ్మిది అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహాస్తూపం, అశ్వమేధ శాల, స్నానాల గట్టును సందర్శించింది. నాగార్జున కొండ చరిత్ర గురించి గవర్నర్‌కు మ్యూజియం క్యూరేటర్ కమల్ హాసన్ వివరించారు.

## ఏపీ పోలీసులకు పౌరులను కొట్టడం అలవాటైంది.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు ఏపీ హైకోర్టు

### పోలీసుల తీరుపై హైకోర్టు తీవ్ర అసహనం
### పౌరులను కొట్టడం అలవాటుగా మార్చుకున్నారని వ్యాఖ్య
### 2016 నాటి కేసులో 8 ఏళ్లయినా దర్యాప్తు పూర్తికాలేదని అసహనం
### కర్నూలు బాధితుడు ఇప్పటికీ నడవలేని దుస్థితి
### హైకోర్టు డ్రైవర్‌పై దాడి ఘటన ప్రస్తావన
### కోర్టు ఆదేశాలతోనే ఫైనల్ రిపోర్ట్ దాఖలు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 18 రాష్ట్రంలో పోలీసుల వైఖరిపై ఏపీ హైకోర్టు తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేసింది. పౌరులను అక్రమంగా నిర్బంధించడం, వారిపై దాడి చేయడం పోలీసులకు ఒక అలవాటుగా మారిందని ఘాటుగా వ్యాఖ్యానించింది. నిందితులపై హత్య కేసు లేదా దొంగతనం కేసు నమోదు చేసినా, చట్టప్రకారం నడుచుకోవాలే తప్ప, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అధికారం పోలీసులకు లేదని స్పష్టం చేసింది. కర్నూలు జిల్లా చిప్పగిరి గ్రామానికి చెందిన గొల్ల జయపాల్ యాదవ్‌ను 2016లో సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని తీవ్రంగా కొట్టారని, ఆ దెబ్బల కారణంగా బాధితుడు ఎనిమిదేళ్లు గడిచినా ఇప్పటికీ సరిగా నడవలేని దుస్థితిలో ఉన్నాడని కోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. తనను చిత్రహింసలకు గురిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని జయపాల్ 2016లో ఫిర్యాదు చేస్తే, ఇన్నేళ్లయినా ఆ కేసులో తుది నివేదిక దాఖలు చేయకపోవడంపై న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో




పోలీసుల పనితీరును ఉదహరిస్తూ న్యాయమూర్తి మరో ఘటనను గుర్తుచేశారు. "ఇటీవల హైకోర్టులో పనిచేసే డ్రైవర్‌పై మంగళగిరి సీఐ దాడి చేశారు. మేము జోక్యం చేసుకుని జిల్లా ఎస్పీని పిలిపించి మాట్లాడితే తప్ప కేసు నమోదు చేయలేదు. ఆ తర్వాత స్వయంగా డీజీపీతో మాట్లాడటంతో దర్యాప్తు అధికారిని నియమించి, ఆ సీఐని వీఆర్‌కు పంపారు. రాష్ట్రంలో పోలీసుల పనితీరు ఈ విధంగా ఉంది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. జయపాల్ కేసులో కర్నూలు ఎస్పీ, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌ను కోర్టుకు హాజరుకావాలని ఆదేశించిన తర్వాతే, ఈ నెల 14న పోలీసులు సంబంధిత కోర్టులో తుది నివేదిక దాఖలు చేశారని న్యాయమూర్తి పేర్కొన్నారు. కేసును మూసివేయాలని పోలీసులు భావిస్తే, ఆ విషయాన్ని కోర్టుకు తెలిపి, న్యాయస్థానం ఆమోదం పొందాలని సూచించారు. ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేస్తూ, తుది నివేదిక కాపీని పిటిషనర్‌కు అందజేయాలని ఆదేశించారు. అదే సమయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌కు కోర్టు హాజరు నుంచి మినహాయింపు ఇస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదంత్రుటిలో పెను ప్రమాదం నుంచి బయటపడ్డ ప్రయాణికులు

### గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌లో చెలరేగిన మంటలు
### బోగీ నుంచి పొగలు రావడంతో రైలు నిలిపివేత
### ఘటనలో మూడు కోచ్‌ల దగ్ధం
### ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసుల వెల్లడి
### అగ్నిప్రమాద కారణాలపై కొనసాగుతున్న దర్యాప్తు

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 18 పంజాబ్‌లో ప్రయాణికుల తో వెళుతున్న గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం సంభవించినా, సిబ్బంది అప్రమత్తతతో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన సిర్హింద్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది.

పూర్తి వివరాల్లోకి వెళితే... అమృత్‌సర్ నుంచి సహర్సా వెళుతున్న గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ రైలు (Train No. 12204) అంబాలాకు అర కిలోమీటరు దూరంలో ఉండగా, ఒక బోగీ నుంచి దట్టమైన పొగలు రావడాన్ని సిబ్బంది, ప్రయాణికులు గమనించారు. దీంతో వెంటనే అప్రమత్తమైన లోకో పైలట్ రైలును నిలిపివేశారు. ప్రయాణికులు భయాందోళనతో కిందికి దిగి పరుగులు తీశారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి




తెచ్చారు. ప్రయాణికులను సకాలంలో రైలు నుంచి దించివేయడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని సిర్హింద్ జీఆర్‌పీ ఎస్‌హెచ్‌ఓ రతన్ లాల్ తెలిపారు. అయితే, ఈ ప్రమాదంలో మూడు కోచ్‌లు మంటల్లో కాలిపోయినట్లు ఆయన వివరించారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ సంఘటనతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు పంపించారు.

# విజయవంతంగా బీసీ బంద్

## సంపూర్ణ బంద్ కు సహకరించిన వ్యాపార వాణిజ్య సంస్థలు





**నుగురు వెంకటాపురం నివాస్ న్యూస్ అక్టోబర్ 18**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో బీసీ బందుకు సహకరించినవాడ బలిజ సేవా సంఘం మరియు కాపు సంఘం ,పెరిక సంఘం, మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున వెంకటాపురం గ్రామం శివాలయం దగ్గర నుండి కనకదుర్గమ్మ గుడి వరకు ర్యాలిగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసనలు తెలియజేస్తూ అంబేద్కర్ సెంటర్లోములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గల వాడ బలిజ సేవా సంఘం మరియు కాపు సంఘం ,పెరిక సంఘం, మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున వెంకటాపురం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేస్తూ. అంబేద్కర్ సెంటర్లో భూపాలపట్నం టు భద్రాచలం ప్రధాన రహదారిపై బైఠాయించి సుమారు మూడు గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42% శాతం రిజర్వేషన్ల కొరకు రాష్ట్రవ్యాప్త బీసీ బంద్ కు

జాతీయ బీసీ నాయకులు ఆర్ కృష్ణయ్య, పిలుపుమేరకు

బీసీ నాయకులు తీన్మార్ మల్లన్న పిలుపుమేరకు, వెంకటాపురం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీలు నిరసనలు తెలియజేయడం జరిగింది. 52 శాతం ఉన్నటువంటి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించలేకపోతున్న ప్రభుత్వ పాలకులకు మా హక్కులు మాకు కల్పించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% అసెంబ్లీ తీర్మానం చేసినప్పటికీ అన్ని ఉన్న అల్లుని నోట్లో శని ఉన్నట్లు. కొంతమంది అగ్రకుల నాయకులు కోర్టుకు వెళ్లడం వల్ల. హైకోర్టు ఈ యొక్క రిజర్వేషన్ను కొట్టి వేయడం జరిగింది. దాని దృష్టిలో ఉంచుకొని సుప్రీంకోర్టుకు వెళ్లిన ప్పటికీ సుప్రీంకోర్టు కూడా కొట్టివేసి పాత పద్ధతిలోనే ఎలక్షన్ కు వెళ్లాలని జీవో ఇవ్వడం బీసీ సంఘాలకు ఎంతో తీరని అన్యాయం జరుగుతుందని బీసీ సంఘాలు మీకున్నటువంటి హక్కులను అడగడం లేదు మాకు రావాల్సిన వాటా మాకు ఇవ్వాలని కోరుతున్నాము తప్ప మీదే మేము అడుక్కోవడం లేదు మాకు రావలసింది మాకు ఇవ్వాల్సిందే లేనియెడల దశలవారి ఉద్యమాలు ఉధృతం చేసి మరోసారి తెలంగాణ ఉద్యమం ఎలా జరిగిందో అంతకన్నా 10 రెట్ల ఎక్కువ ఉద్యమాలు చేయడానికి బీసీ సంఘాలు ముఖ్యంగా వాడ బలిజ సంఘం వెనకాడబోమని తెలియజేశారు. ఈ బంద్ కు సహకరించి మద్దతు తెలిపినటువంటి కాంగ్రెస్ పార్టీ మరియు బిఆర్ఎస్ పార్టీ సీపీఐ పార్టీ నాయకులకు. ప్రింట్ మీడియా. ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఈ యొక్క బంద్ శాంతియుతంగా ప్రశాంతంగా, జరుగుటకు సహరించిన వెంకటాపురం ఎస్ ఐ. కొప్పుల తిరుపతి రావు కి.పోలీస్ సిబ్బందికి. కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గగ్గూరి రమేష్, మండల అధ్యక్షులు బొల్లె సునీల్, ఉపాధ్యక్షులు డర్ర రవి, సహాయ కార్యదర్శి తోట సతీష్, యువ నాయకులు కొక్కురి, ముత్యాలరావు, బానారి సమ్మయ్య, కాపు సంఘ నాయకులు కళాధర్, రావు, గార్లపాటి రవి, జక్కుల శ్యాము, వెంకటేశ్వర్లు బోల్లె సారయ్య, సువ్వ వెంకటేశ్వర్లు, కొప్పుల వినోద్, నాగేశ్వరరావు, విజయ్, దినేష్, సాయి, జయరాం, పాండురాజు, నరసింహారావు, పోతురాజు, తదితరులు పాల్గొన్నారు

## ఇకపై గుర్తింపు కార్డు లేకుండానే ఫ్రీ బస్సు జర్నీ

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 18 తెలంగాణ ఆర్టీసీ మహిళల ఉచిత బస్సు పథకం మహాలక్ష్మీ పథకం అమలులో భాగంగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. పథకం అమలులో భాగంగా ప్రత్యేక బస్సులు, స్మార్ట్ కార్డుల జారీపై కసరత్తు తుది దశకు చేరింది. ప్రయాణికులకు బస్సుల నిర్వహణపై ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు కొత్త యాప్ ద్వారా బస్సుల ట్రాకింగ్ అందుబాటులోకి తెస్తోంది. ఇకపై గుర్తింపు కార్డులుగా ఆధార్ అవసరం లేకుండా నిర్ణయాలు అమలు చేస్తోంది. మహిళలకు స్మార్ట్ కార్డులు ఇచ్చేందుకు హైదరాబాద్‌లో పైలట్ ప్రాజెక్టు ప్రారంభించి, ఆ తర్వాత



రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని భావిస్తోంది.